
వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 136
శనివారం | 25 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5



# దూసుకుపోతున్న కారు

- గండ్ర వెంకటరమణారెడ్డికి బ్రహ్మరథం పడుతున్న జనం
- బీఆర్ఎస్ తుఫానులో విపక్షాలు గల్లంతు
- అడుగడుగునా జేజేలు పలుకుతున్న ఓటర్లు

7లో..






# నా కుటుంబ సభ్యులారా..!

- తెలుగులో మాట్లాడుతూ సభికుల్లో ఉత్సాహం నింపిన ప్రధాని
- మోదీ మూడు రోజుల పర్యటనతో పార్టీ శ్రేణుల్లో ఆనందం
- అతిరథ మహారధులంతా ఇక్కడే
- అధికారమే లక్ష్యంగా అడుగులు
- మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం అంటూ ప్రచారం

ప్రధాని మోదీ స్వయంగా తెలంగాణపై ఫోకస్ పెట్టారు. గతంలో ఎప్పుడూ లేనంతగా దృష్టి సారించారు. అధికారమే లక్ష్యంగా వ్యూహ రచన చేస్తున్నారు. బీజేపీ గెలిస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్న సంకేతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. ఉపాధి అవకాశాలపై యువతకు, నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నారు. ఇప్పటికే మోదీతోపాటు బీజేపీకి చెందిన అతిరథ మహారధులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా రాష్ట్రంలోనే మకాం వేసి ప్రచారాలను ముమ్మరం చేశారు. ప్రతి బహిరంగ సభలో బీఆర్ఎస్ అంటే అవినీతి, అక్రమాలు.. బీజేపీ అంటే భరోసా అన్న సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.. బీజేపీ అధికారంలోకి వస్తే ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతి, అక్రమాల నిగ్గు తేలుస్తామంటూ ప్రకటిస్తున్నారు. అవినీతి కేసీఆర్‌ను ఇంటికి పంపించడం ఖాయమంటున్నారు. మతపరమైన రిజర్వేషన్లను తొలగిస్తామని, ఎస్సీ వర్గీకరణను సాధించి చూపుతామంటూ హామీ ఇస్తున్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత ప్రజా పాలన అందిస్తామంటూ ప్రకటిస్తున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..



## రూ.కోటి పట్టివేత

అదుపులోకి తీసుకున్న కారు, ఇద్దరు వ్యక్తులు

8లో..

## హెూరెత్తిన బీఆర్ఎస్ ప్రచారం

నరేందర్ వెంటే స్థానికులు



8లో



8లో..

## కోరిన కోర్కెలు తీర్చే.. బుగులోని వెంకన్న

- రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- ప్రతి ఏటా లక్షలాది మంది భక్తుల హాజరు
- ఏర్పాట్లు పూర్తిచేసిన దేవస్థాన కమిటీ

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలి

హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్




8లో

వరంగల్ వాయిస్ Evening Daily
శనివారం 25, నవంబర్ 2023
www.warangalvoice.net




# నా కుటుంబ సభ్యులారా..!

**తెలుగులో మాట్లాడుతూ సభికుల్లో ఉత్సాహం నింపిన ప్రధాని**

**మోదీ మూడు రోజుల పర్యటనతో పార్టీ శ్రేణుల్లో ఆనందం**

**అతిరథ మహారథులంతా ఇక్కడే**

**అధికారమే లక్ష్యంగా అడుగులు**

**మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం అంటూ ప్రచారం**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అధికారమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పావులు కదుపుతోంది. ఎన్నికలకు మరో నాలుగు రోజులే సమయం ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ వ్యూహ రచన చేస్తోంది. అందులో భాగంగానే ప్రధాని నరేంద్ర మోదీతోపాటు ఆ పార్టీకి చెందిన అతిరథ మహా రథులంతా తెలంగాణలో మకాం వేసి ఎన్నికల ప్రచారాన్ని ఉధృతలూగిస్తున్నారు. మూడు రోజుల పాటు ఇక్కడే ఉంటూ ఎన్నికల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన బహిరంగ సభల్లో పాల్గొన్న అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేబీ నడ్డాలు బీఆర్ఎస్ అవినీతికి చరమగీతం పాడాలంటూ అభ్యర్థిస్తున్నారు. బీజేపీ వాగ్దానం ఇచ్చిందంటే అమలు చేసి తీరుతుందంటూ భరోసా ఇస్తున్నారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామంటూ ప్రకటించాం. ప్రజలు ఆశీర్వదించి అధికారం కట్టబెడితే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామంటున్నారు.

## తెలుగులో మాట్లాడుతూ..

మోదీ ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన బీసీల ఆత్మగౌరవ సభ, అణగారిన వర్గాల విశ్వరూప మహాసభకు చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు రాష్ట్రంలోనే తిష్ఠవేసి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపేందుకు కృషి చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాష్ట్రానికి చేరుకున్న మోదీ పలు ప్రాంతాల్లో భారీ బహిరంగ సభల్లో పాల్గొని నిరుద్యోగులు, యువతకు భరోసా కల్పించేలా ప్రసంగించారు. ప్రతి వాఖ్యానికి ముందు తెలుగులో నా కుటుంబ సభ్యులారా..అంటూ అందరినీ ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. చివరణ భారత్ మాతాకి జై అంటూ శిరసు వచ్చి ప్రణామం చేయడంతో చప్పట్లతో జేజేలు పలికారు. ప్రతి ఒక్కరినీ ఆయన ప్రసంగం అమితంగా ఆకట్టుకుంది.



## చెప్పింది చేశాం..

ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, అయోధ్య వంటి విషయాల్లో చిత్తశుద్ధిని చాటుకున్నామని ప్రధాని మోదీ ప్రకటించారు. గిరిజన వర్సిటీ ఏర్పాటు చేస్తామన్న హామీనీ నిలబెట్టుకున్నామన్నారు. నిజామబాద్‌కు పసుపుబోర్డు ఇచ్చామని గుర్తు చేశారు. మాదిగల సమస్యలు ప్రస్తావిస్తూ వారికి కూడా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. నేను ఇచ్చే మాటలే గ్యారంటీ. దేశానికి బీసీని ప్రధాని చేసింది కూడా బీజేపీనే అన్నారు. స్వార్థం కోసం టీఆర్ఎస్ హఠాత్తుగా బీఆర్ఎస్‌గా మారిందని, యూపీఏ కాస్త ఇండియా కూటమిగా మారిపోయిందని విమర్శించారు. తొమ్మిదేళ్ల వారి పాలనపై ప్రజలు విసిగిపోయారన్నారు. ఇక్కడి ప్రజలు బీఆర్ఎస్ నుంచి విముక్తి కోరుతున్నారన్నారు.

## బీజేపీ వైపు తెలంగాణ చూపు..

ఈసారి తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని ఆ పార్టీకి చెందిన నేతలు ప్రకటిస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే బీజేపీ విధానాలున్నాయంటున్నారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకుంటామంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరికి ఎప్పుడు డబ్బులు అవసరమైనా అప్పుడు నీటి పారుదల శాఖ పథకాలను పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ప్రజాధనం అంతా కేసీఆర్ కుటుంబ సభ్యుల జేబుల్లోకి వెళ్ళిందంటూ ఘాటుగా విమర్శిస్తున్నారు.

## మరో రెండు రోజులు..

ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచారు. ఆదివారం, సోమవారం కూడా ప్రచారం నిర్వహించనున్నారు. కాగా రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ప్రధాని మోదీ ప్రకటించారు. ఖరీఫ్‌లో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అదనంగా కొంటామని, ఇది తెలంగాణ రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఏళ్ల తరబడి వేలాది మంది యువకులు ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. వారి అక్రమాలతో నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ సీఎం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇద్దరు కూడబలుక్కొని రెండు ప్రాంతాల్లో పోటీచేస్తున్నారని ఆరోపించారు. వారికి గుణపాఠం చెప్పాలని ఓటర్లను కోరారు. ఇక్కడే తెలిసిపోతుంది బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని. డిసెంబర్ 3న ప్రజలు కేసీఆర్‌ను తరిమేసినట్లుగా తీర్పు రానుందన్నారు. వీరీ అందరి ఆశీర్వాదంతో మాకు 300 మంది ఎంపీలు ఉన్నారు. మేము బలహీనంగా ఉన్నపుడు మీరు అండగా ఉన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వారు తమ బిడ్డల భవిష్యత్తు కోసం పని చేస్తే.. మేము వీరీ బిడ్డల భవిష్యత్తు కోసం పని చేస్తాం మంటూ ప్రధాని మోదీ ప్రజలకు భరోసా ఇస్తున్నారు.

## హంగ్ వస్తే..

ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నువ్వా.. నేనా అనే రీతిలో పోరు కొనసాగుతోంది. ఒకవేళ హంగ్ కు ఏమాత్రం అవకాశం ఉన్నా.. బీజేపీ కీలకం కావాలని భావిస్తోంది. తెలంగాణలో అధికారంలోకి రాకున్నా కనీసం 20 సీట్లు గెలవాలన్న పట్టుదలతో ఆ పార్టీ ఉంది. అప్పుడు ప్రభుత్వ ఏర్పాటులో మనమే కీలకం అవుతామని భావిస్తున్నారు. దక్షిణ తెలంగాణపై పెద్దగా ఆశలు పెట్టుకోని బీజేపీ ఉత్తర తెలంగాణపై ఫోకస్ పెంచారు. అందుకే గ్రేటర్ పరిధిలోని నియోజకవర్గాలతో పాటు ఉత్తర తెలంగాణలో కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల్లో సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లు గెలుచుకొని రాష్ట్ర రాజకీయాల్లో తన పట్టును నిలుపుకునే ప్రయత్నాల్లో ఉంది. ఇటీవల జీహెచ్ఎంసీకి జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 48 మంది కార్పొరేటర్లను గెలుచుకోవడం.. ఆ పార్టీకి ఈ ఎన్నికల్లో సానుకూల అంశంగా మారనుంది. ఇదే సమయంలో బీజేపీ తెలంగాణలో నాలుగు ఎంపీ సీట్లను గెలుచుకుంది. అందులో కిషన్ రెడ్డి గ్రేటర్ పరిధిలో ఉండగా, మిగితా మూడు ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన ప్రాంతాలే. అందుకే బీజేపీ ఈ ప్రాంతాలపైనే ఫోకస్ పెట్టింది. ఇక్కడే సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లు గెలుచుకొని బీఆర్ఎస్, కాంగ్రెస్ లకు రాజకీయంగా సవాల్ విసరాలని భావిస్తోంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ స్థానాలపైనే హైకమాండ్ ఫోకస్ పెట్టింది. ఇక్కడే బీజేపీ కనీసం 20 సీట్లను గెలుచుకొని రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావిస్తోంది.

# కేసీఆర్‌కు ఈసీ నోటీసులు

## సంయమనం పాటించాలంటూ హితవు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 30న బాన్సువాడ ప్రజాఆశీర్వాద సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి ఘటనపై స్పందిస్తూ కేసీఆర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ సీఈసీకి కాంగ్రెస్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదును పరిశీలించిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ భారత ఎన్నికల సంఘానికి రిపోర్ట్ చేశారు. కేసీఆర్ వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయంటూ ఈసీఐ అడ్వైజరీ కమిటీకి లేఖ రాశారు. కేసీఆర్‌కు లేఖ పంపాలని అడ్వైజరీ కమిటీ నిర్ణయించింది. దీంతో ఈసీఐ ఆదేశాల మేరకు శుక్రవారం అర్ధరాత్రి కేసీఆర్‌కు సీఈవో వికాస్ రాజ్ లేఖను పంపించారు. ఎన్నికల సమయంలో సంయమనం పాటించాలంటూ హితవు పలికారు.

**ANNEXURE 47**
**Format C-1**
Declaration about criminal cases
(As per the judgement dated 25 th september.
of H'ble supreme court in WP (civil) No.536 of 2011
(PI foundation & ORS vs Union of India & Anr)
Name and address : **Kumarswamy Pendela, Vellampally**
Name of Party : **Independent**
Name of Election: **General Election, to the TSLA 2023**
Name of Constituency: **PARKAL -104**
I **Kumarswamy Pendela** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:
(A) Pending Criminal Cases

| SL. No. | Name of Court | Case No and Dated | Status Cases | Sections of Acts Concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | JFMC BALLARPUR | 342/2018 | Pending | IPC-420, actual case on college where work in past |

(B) Details about cases of conviction for criminal Offences

| SL. No. | Name of Court | Description of Punishment | Maximum Punishment imposed | |
|---|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL | NIL |

**ANNEXURE 47**
**Format C-1**
Declaration about criminal cases
(As per the judgement dated 25 th september.
of H'ble supreme court in WP (civil) No.536 of 2011
(PI foundation & ORS vs Union of India & Anr)
Name and address : **Chimmani Devaraju, Athmakur**
Name of Party : **Independent**
Name of Election: **General Election, to the TSLA 2023**
Name of Constituency: **PARKAL -104**
I **Chimmani Devaraju** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:
(A) Pending Criminal Cases

| SL. No. | Name of Court | Case No and Dated | Status Cases | Sections of Acts Concerned and brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | Mattewad PS | 276-2022 | Pending | IPC-379 |

(B) Details about cases of conviction for criminal Offences

| SL. No. | Name of Court | Description of Punishment | Maximum Punishment imposed | |
|---|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL | NIL |

## పరకాలలో పగడాలదే గెలుపు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పరకాల నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాద్ రావుదే గెలుపు అని బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సండ్ల సదానందం అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు, అక్కంపేట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగుల రాజు బీజేపీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కాళీ ప్రసాదరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఉప్పుగల్లు శ్రీకాంత్ రెడ్డి, రవ్వ శివప్రసాద్, రేగుల రాజు, వేముల సురేష్, కొత్తపెల్లి రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు కాశిబుగ్గ ప్రాంతంలోని 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, డివిజన్ ఇంచార్జి గోరంట్ల మనోహర్ ఆదేశానుసారం డివిజన్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చిలువేరు పవన్, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ పలు కాలనీలు బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపనేని నరేందర్ గెలుపు కోసం కాలనీలలో ఓటర్లను మెప్పించే విధంగా కేసీఆర్ ప్రభుత్వం, తెలంగాణ అభివృద్ధి, నరేందర్ చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు తెలుపుతూ వివిధ కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వివేకానంద కాలనీ అధ్యక్షుడు మెరుగు రవీందర్ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు క్యాతం రంజిత్ వేముల నాగరాజ్, బానోత్ కిరణ్ నాయక్, నాసం హరీష్, కిషోర్, రమేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## గండ్ర సత్తన్న గెలుపునకు ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఉప సర్పంచ్ రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు వీరన్న తమ గ్రామంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆరు గ్యారెంటీల లను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ చేయి గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామర కొండ రమేష్, బుచ్చిరెడ్డి, రాజ్ కుమార్, శ్రీనివాస్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డివి తుపాకి రాముడి మాటలు

### కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయం
### ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాటలు తుపాకి రాముడి మాటలు లాగా ఉన్నాయని, ప్రజలు విశ్వసించరని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. శాయంపేట మండలంలోని కొప్పుల, వసంతపూర్, గంగిరేణి గూడెం, సూర్య నాయక్ తండ, కాట్రపల్లి, ప్రగతి సింగారం, పత్తిపాక, జోగంపల్లి, పెద్దకోడపాక గ్రామాలలో శనివారం జోరుగా ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగింది. యాత్రలో భూపాలపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొనగా వారికి కోలాటలు, బతుకమ్మలతో మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ విశ్వాసం లేని పార్టీల మాటలు ప్రజలు నమ్మరని, మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీకి సానుకూల వాతావరణం ఉందన్నారు. విశ్వసనీయత లేని పార్టీల మాటలను ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని పేర్కొన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. గ్రామాలలో ప్రచారం చేస్తున్న క్రమంలో ప్రజల నుంచి విశిష్ట స్పందన లభిస్తుందని తెలిపారు. మూడు గంటల కరెంట్ అంటున్న కాంగ్రెస్ కావాలా, మోటర్లకు మీటర్లు అంటున్న బీజేపీ కావాలా, 24 గంటల నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్న బీఆర్ఎస్ కావాలో అని విజ్ఞులైన ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం, వాణిజ్యం, విద్య సమదృష్టితో పరిపాలన చేస్తున్న కేసీఆర్ గారికి మూడోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, మాజీవైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి, సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, పోతు సుమలత రమణారెడ్డి, ఒంటేరు వనమా వీరస్వామి, ఎంపీటీసీలు మేకల శ్రీనివాస్, వావిలాల వేణు, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, సామల మధుసూదన్, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు అండగా నిలవండి

### ఎమ్మెల్యే చల్లా సతీమణి జ్యోతి



**వరంగల్ వాయిస్, పరకాల :** గడిచిన పదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మంచి చేస్తున్న పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అండగా నిలవాలని వారి సతీమణి చల్లా జ్యోతి కోరారు. శనివారం పరకాల పట్టణంలోని 21, 9వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలు జ్యోతికి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పరకాల అభివృద్దే మా అభిమతమని, పరకాల నియోజకవర్గం మరింత డెవలప్ చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. 2014కు ముందు, తర్వాత ఎలా ఉందో ప్రజలు ఒకసారి మనస్సుపెట్టి ఆలోచించి చూడాలని కోరారు. పరకాల పట్టణం దశదిశలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు. గతంలో పట్టణవాసులు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు పరిష్కరించామన్నారు. ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలతో ప్రజల్లోకి వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గడపగడపకు వెళ్లి బొట్టుపెట్టి చల్లా ధర్మారెడ్డికి అత్యధిక మెజారిటీతో విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వాడవాడలా ప్రచారం హోరెత్తిస్తున్నారు. శనివారం మండలంలోని ముత్తారం గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊరడి జైపాల్ రెడ్డి, కదారి ఆదాం, మ్యాక స్వామి, రేణికుంట్ల యాకుబ్ ఆధ్వర్యంలో చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లపై ప్రజలు నమ్మకంతో ఉన్నారని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దేవరాజు శంకర్, మ్యాక దేవయ్య, యెహోను, కడారి వీరభద్రయ్య, నిరంజన్, దండెపల్లి కమలాకర్, మ్యాక విజేత, పోగుల ప్రసాద్, మ్యాక శ్రీను, ఇంగే తిరుపతి, మహిళలు పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్‌లను తరిమికొట్టాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** కొట్లాడి సాధించుకున్న తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో స్థానం లేకుండా చేయాలని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరారు. శనివారం నియోజకవర్గంలోని సంగెం మండలం రామచంద్రపురం గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ లంగాణను అన్ని రంగాల్లో కేసీఆర్ అభివృద్ధి చేశారని,వారి పాలనలో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఉన్నారని అన్నారు. అలాంటి సమయంలో అరవై ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క ఛాన్స్ అంటూ బోగస్ మాటలు చెప్పుకుంటూ ప్రజలను మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారన్నారు. అలాంటి పార్టీల నాయకులు గ్రామాలకు వస్తే తరిమికొట్టాలన్నారు. ఒక్క రామచంద్రపురం గ్రామంలోనే దాదాపు రూ. 53కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గంలోని మన సంగెం మండలానికి టెక్స్ టైల్ పార్క్ తీసుకువచ్చామని, దానిలో గ్రామ యువత అవకాశాలు కల్పిస్తామని అన్నారు.

### చల్లాకు వెలుమల మద్దతు..

తమ పూర్తి మద్దతు పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అని సంగెం మండలం కాపులకనపర్తి గ్రామానికి చెందిన వెలుమ కులానికి చెందిన 50కుటుంబాలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి చల్లా ధర్మారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దుగ్యాల గోపాలరావు, కార్యదర్శి పొలాల గోపాలరావు, సభ్యులు దుగ్యాల దేవేందర్ రావు, తక్కళ్లపెల్లి వెంకటేశ్వర రావు, లింగారావు, పోలం రాజేశ్వర రావు, ధర్మారావు, జనార్ధన్ రావు, రామారావు, ప్రసాదరావు, రాజు, కమలాకర రావు, ప్రభాకర్ రావు, ఉడుతపల్లి రవీందర్ రావు, కాంతారావు, అన్నమనేని ప్రతాప్ రావు, అజయ్, రాము, శివ, ప్రశాంత్, సంతోష్, అక్షయ్, నవీన్ తదితరులు ఉన్నారు.

# కడవెండిలో ఎర్రబెల్లికి జననీరాజనం



**వరంగల్ వాయిస్, కడవెండి :** పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి డప్పు చప్పుళ్లు, కోలాటాం, బతుకమ్మలతో అంగరంగ వైభవంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కడవెండి గ్రామం గులాబీ జన సంద్రంగా మారింది. ప్రచారం సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ఈ కడవెండి గడ్డకు ఎంతో చరిత్ర ఉందన్నారు. దొడ్డి కొమురయ్య నల్ల నర్సింలు, ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డి, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని ప్రాణాలను త్యాగం చేసిన గడ్డ కడవెండి అని కొనియాడారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఈ కడవెండి గ్రామానికి ఏం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు రైతులను గ్రామాలను పట్టించుకోలేదన్నారు. నేను మీ గ్రామానికి మొదటిసారిగా వచ్చిన్నప్పుడు కడవెండి గ్రామానికి రోడ్డు బ్రిడ్జి సరిగ్గా లేకుండే, నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఈ గ్రామానికి బ్రిడ్జి కట్టించానని తెలిపారు. కడవెండి గ్రామం నుంచికోలుకొండ దాకా తారు రోడ్డు వేయించానని, మీ పంట పొలాలలోకి గోదావరి జలాలను మళ్లించానని, మీ గ్రామంలో వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణం చేసి నీటి సామర్థ్యాలను పెంచి పంటపొలాలకు నీరు అందించానని పేర్కొన్నారు. కేసీఆర్ రైతులకు పెట్టుబడి సహాయం అందించి రైతుకు గిట్టుబాటు ధర కల్పించారని, ప్రభుత్వమే పండిన పంటను కొనుగోలు చేసిందన్నారు. రైతు మృతి చెందితే ఆ కుటుంబం రోడ్డుపై పడొద్దని రైతు బీమాతో ఆ రైతు కుటుంబానికి దీమా అందిచ్చిన ఘనత సీఎం కేసీఆర్ ది అని అన్నారు. ఆలోచించి నిర్ణయం తీసుకోండని, కారు గుర్తుకు ఓటేసి గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతిరెడ్డి బేత్లీనా లీనారెడ్డి, ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్ యాదవ్, ఎంపీపీ బస్వా సావిత్రి మల్లేష్, జడ్పీటీసీ పల్లా భార్గవి సుందర్ రామిరెడ్డి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, ఉప సర్పంచి కాశబోయిన నాగేష్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ మదార్ పాష, కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాషిపాక భిక్షపతి, ముదిరాజ్ సంఘం నాయకుడు కాశబోయిన మల్లేష్, రాజ్ కుమార్, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా పొన్నం గెలుపు పక్కా



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హుస్నాబాద్ నియోజకవర్గంలో పొన్నం ప్రభాకర్ గెలుపు ఖాయమని, ఆయనకు ఓటువేసి గెలిపించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని జిల్లా నాయకుడు పచ్చునూరి కరుణాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో మీడియాతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 70నుంచి 88అసెంబ్లీ స్థానాలు గెలిచి అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్లు రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ పాలనలో మగ్గిపోయిందని ఆరోపించారు. కేసీఆర్ ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేశారని చెప్పారు. దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి వంటి హామీలు, దళితబంధు, బీసీ బంధు దశలవారీగా ఇస్తానని రాజకీయ పబ్బం గడిపారని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ప్రజల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల మాయమాటలు ఇప్పుడు ప్రజలు నమ్మేపరిస్థితి లేరన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలందరూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను వ్యతిరేకించండి

### టీపీఎఫ్ టీపీ జాక్ నాయకుల పిలుపు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** ఈ నెల 30న జరిగే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్న మతోన్మాద బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలను వ్యతిరేకించాలని ఇతర రాజకీయ పార్టీలను నిలదీయాలని ప్రజలను కోరుతూ శనివారం వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ లో ఆయా సంఘాల నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకురాలు బి రమాదేవి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్టీలు ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం చూపించకుండా జనాకర్షణ పథకాలతో ప్రజల ఓట్లు పొందాలని చూస్తున్నాయని వారన్నారు. ప్రజల ప్రధాన సమస్య అయిన భూమి, విద్య, వైద్యం, ఉపాధి, మొదలైనవి పక్కకు నెట్టి వేయబడ్డాయని వారన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న ప్రజా సంఘాల నాయకులు, మేధావులపై కేసీఆర్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు భూములు పంచకపోగా, దళితుల, పేద ప్రజల భూములు లాక్కున్నదని, ప్రశ్నించిన రైతులను చిత్రహింసలు గురిచేసి జైల్లో పెట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ టీపీ జాక్ నాయకులు పులి అరుణ, యాకర సోమయ్య, సాగర్, సంజీవ, కృష్ణ, అక్బర్, శ్యామ్, భాస్కర్, లక్ష్మణ్, రాజు, రాంబాబు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలనకు చరమగీతం పాడాలి

### మాజీ కార్పొరేటర్ శామంతుల ఉష శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, శివనగర్ :** వరంగల్ నగరంలోని 34వ డివిజన్ లో ఇంటింటికి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ గెలుపు కోరుతూ, మాజీ కార్పొరేటర్ శామంతుల ఉష శ్రీనివాస్ శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాలను కలిసి మద్దతు కొరారు. ఈ కార్యక్రమంలో విజయరాంచందర్, వెంకన్న, పట్టూరి సుధాకర్, సామంతుల కిరణ్, శ్రీధర్, అంకం సత్యం, సునంద, లక్ష్మి, రజిత, నర్మదా పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే 192మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ట్రస్టు నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్(రిటైర్డ్ టీచర్) ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందించారు. ఇందులో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 44 మంది విద్యార్థులకు ,తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ (టీఎస్ఎంఎస్)లో 90మంది విద్యార్థులకు, జిల్లా పరిషత్ హై స్కూల్ భీమదేవరపల్లిలో 19మంది విద్యార్థులకు, జిల్లా పరిషత్ హైస్కూల్ గర్ల్స్ ముల్కనూరులో ఏడుగురు విద్యార్థులకు, జిల్లా పరిషత్ హైస్కూల్ బాయ్స్ ముల్కనూర్ లో 13మందికి, జిల్లా పరిషత్ హైస్కూల్ కొత్తపల్లిలో 19మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పి.జ్యోతి మాట్లాడుతూ తల్లి పేరు పై ట్రస్టు ఏర్పాటు చేసే సమాజంలోని పేదలకు సేవ చేయడమనేది గొప్ప విషయమన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం, పదో తరగతి విద్యార్థులకు అవార్డులు ఇవ్వడం, టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ట్రస్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రూ. 2లక్షల రూపాయలు విలువ చేసే పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండల విద్యాధికారి ఎ.వెంకటేశ్వరరావు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పి.జ్యోతి , టీఎస్ఎంఎస్ వైస్ప్రిన్సిపాల్బి.కుమార్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్ పి.హిమ సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పాటుపడే వారికే ఓటేయాలి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో కాజీపేట అభివృద్ధి కోసం పాటుపడే వారికి ఓటు వేయాలని తెలంగాణ విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ తిరునహరి శేషు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం కాజీపేటలో టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శృంగారపు వినయ్ చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు పాల్గొని మాట్లాడుతూ కాజీపేట బ్రిడ్జి విస్తరణ కోసం కాజీపేటలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కాలేజీల ఏర్పాటు కోసం మేము చేసిన పోరాటాల ఫలితంగా బ్రిడ్జ్ విస్తరణ జరుగుతుందన్నారు. కాలేజీ ఏర్పాటుకు అప్పటి విద్యాశాఖ మంత్రి హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఏర్పాటు కాలేదని విమర్శించారు. పీఓహెచ్ పరిశ్రమ తరలిపోకుండా కాజీపేట రైల్వే డివిజన్ కోసం మేము చేస్తున్న పోరాటం కాజీపేట ప్రజలు చూస్తూనే ఉన్నారని తెలిపారు. అభ్యర్థుల గెలుపోటమిలో కాజీపేట ఓటర్ల కీలకం కాబట్టి కాజీపేట సమస్యలను పరిష్కరించే వారిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, శ్రీకాంత్, బన్నీ, యశ్వంత్, సిద్ధు, తదితర, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** బీఆర్ఎస్ అభ్యర్థి చల్లాధర్మారెడ్డి గెలుపు కోరూతూ శనివారం నీరుకుళ్ల గ్రామంలో యువత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రదానకార్యదర్శి ఆర్షం మధుకర్ అధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఆడబిడ్డల మేనమామగా కళ్యాణలక్ష్మి, వృద్దులకు, వికలాంగుల పెద్దకొడుకు లాగా, రైతులకు రైతుబంధు బాంధవుడిగా రైతు భీమా పథకాలను కేసీఆర్ అందించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దిన మన కేసీఆర్ నాయకత్వంలో మరోసారి పరకాల అభివృద్ధి ప్రధాత చల్లా ధర్మారెడ్డిని అత్యధిక మజార్టీతో గెలిపించాలని కోరారు. పరకాల నియోజవర్గం అభివృద్ధిలో ముందు నిలవడం, టెక్స్టైల్ పార్కును మన ప్రాంతానికి తీసుకురావడం చల్లా ధర్మారెడ్డి కృషితోనే జరిగిందని గుర్తు చేశారు. కాబట్టి యువత చల్లా ధర్మ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ ప్రచారంలో యువత, నాయకులు, ఆర్షం సునీల్, మనగాని రాకేష్, అల్లం అఖిల్, ఆర్షం మధు, ఆర్షం సతీష్, మనగాని గోపాల్, ఉడుత శశికుమార్, అర్షం ప్రశాంత్, వేలుపుల కన్ని, జన్ను తరుణ్, బోరహాని శ్యామ్, ఎస్కే అశోక్, కిషన్, లోలటి మహేష్, అల్లం నితిన్, పెనుకుల శివ, నద్దునూరి రాజు, ఎంబీ సమీర్ పాల్గొన్నారు.

## కారుకు ఓటేద్దాం.. సతీష్ బాబును గెలిపిద్దాం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** హుస్నాబాద్ నియోజకవర్గంలో శనివారం భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ కారు గుర్తు ప్రచారంలో భాగంగా భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలోనూ గ్రామ అధ్యక్షుడు సాతూరు చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తూ కూడలి వద్ద గ్రామ ప్రజలతో ప్రజా సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. మూడోసారి ముచ్చటగా కారు గుర్తుకు ఓటేసి సతీష్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గ సబ్బండ వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వెంటనే ఉన్నారని, కేసీఆర్ పరిపాలనే కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని వారు అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలే మళ్లీ ప్రభుత్వం ఏర్పడడానికి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కండె సుధాకర్, దళిత ప్రజాసంఘాల నాయకులు రేణిగుంట్ల భిక్షపతి, నాగిళ్ల చందర్ పార్నందుల సురేష్, కాదాస్ ప్రవీణ్, తాళ్ల పెల్లి మధుకర్, అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కే ప్రైవేట్ టీచర్ల మద్దతు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రైవేట్ టీచర్ల మద్దతు భారత రాష్ట్ర సమితి పార్టీకే అని తెలంగాణ ప్రైవేట్ టీచర్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునీల్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో సమావేశమైన జిల్లా ప్రైవేట్ టీచర్ల కమిటీ ఫోరం, విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్ అలీ, రాష్ట్ర కమిటీ, ప్రగతి భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావును కలిసి ప్రైవేట్ టీచర్ల సమస్యలు వివరించగా, దానికి మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మీకున్న అన్ని సమస్యలు ముఖ్యంగా ఈపీఎఫ్, ఈఎస్ఐ, 12నెలల వేతనం, హెల్త్ కార్డ్, తదితర అంశాలను ప్రస్తావిస్తూ అన్నింటికీ తగు పరిష్కారం చేస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రైవేట్ టీచర్ ఫోరం సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ పార్టీకి తెలిపింది. కరోనా కష్ట సమయంలో భారత దేశంలో కేవలం ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే రూ. 2,000, 25కిలోల బియ్యం ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. దానికి కృతజ్ఞతా భావంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో గల అన్ని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా నిలిచి వారి గెలుపునకు కృషి చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కృష్ణా రెడ్డి, స్రవంతి, అనిల్, సల్మాన్, పవన్, రవి, రమేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** వర్ధన్నపేట నియోజకవర్గం హసన్‌పర్తి ఎర్రగట్టుగుట్ట నుంచి దాదాపు 50మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి జంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే ప్రజలకు చేర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాల దోపిడిని తట్టుకోలేక ప్రజలు ఈరోజు కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరడం జరుగుతుందన్నారు. కాబట్టి వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినయన్నను మెజారిటీతో గెలిపించాలి



**వరంగల్ వాయిస్‌బీ హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం 53వ డివిజన్ లో ఇంటి ఇంటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్బంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీ లకు అవకాశం ఇస్తే ఇబ్బందులు వస్తాయని అన్నారు. ఐదో సారి కూడా వినయ్ భాస్కర్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరి పవన్, కస్తూరి రాజు, కొండపర్తి అరుణ్, ఎరా మేఘనత్, బందెల శేఖర్, సాయి దీరజ్, మౌని, విజయ్, బంటీ, దీక్షిత్, రమేష్, కరణ్, రాజు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కుంకుమేశ్వరాలయంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో ప్రసిద్ధ శ్రీ కుంకుమేశ్వర దేవస్థానంలో కార్తీక మాసోత్సవ పూర్వక వజ్రగధిత పాశుపత మహా రుద్ర యాగ సహిత ఆకాశ దీపోత్సవ మహా అన్నదాన మహెూత్సవాలు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున అత్యంత వైభవంగా నిర్వహించదుతున్నాయి. కార్తీక మాసం నిత్య అన్నదాన కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఎక్కటి స్వప్ -శ్రీనివాస్ రాజీపేటకు చెందిన దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అల్పాహారం గోరంటల రాజ్యలక్ష్మి-శంకర్ లింగం దంపతులు స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, భక్తులు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

### బీజేపీ నేత గంటా రవికుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని డివిజన్ 34లో 130వ బూత్ భూపేష్ నగర్, శివనగర్ ప్రాంతాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీ నేత గంటా రవికుమార్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజలందరిని కలిసి నియోజకవర్గం అభివృద్ధి చెందకపోవడానికి గల కారణాలను వివరించారు. ఈ ప్రచారంలో బీజేపీకి మద్దతుగా అశేష ప్రజానీకం పాల్గొన్నారు. బీజేపీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని డివిజన్ ప్రజలు తెలిపారు. ఈ సందర్బంగా గంటా రవికుమార్ మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉన్నదని, ఏండ్లు గడుస్తున్నా గానీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. సమస్యల పరిష్కారంలో అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు విఫలమయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేతలంతా కమీషన్లు, వాటాలు తీసుకుని అవినీతి సొమ్ముతో కోట్లు సంపాదించుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ ప్రభుత్వం అయితే, బీఆర్ఎస్ ప్రభుత్వం వాటాల ప్రభుత్వం అయ్యిందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ తరపున గుర్తింపు ఉంటుందన్నారు. బీజేపీ ప్రభుత్వం దళితులకు, బీసీలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీని గెలిపించండి.. అభివృద్ధిని అడగండి


### పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో శనివారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని మమతా నగర్, మాదారం దళిత కాలనీ, నటరాజ్ టాకీస్, జయ డీలక్స్, ఆకులవాడ, పిట్ట వాడ, కుమ్మరి వాడ, కూరగాయల మార్కెట్ వరకు ప్రచారం చేశారు. ప్రచారంలో ప్రతి ఇంటింటికి వెళ్లి బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రాష్ట్రంలో బీజేపీ వస్తే ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బహుజన బిడ్డగా మీ ముందుకు వచ్చానని, ఆదరించండి గెలిపించండని కోరారు. పట్టణంలోని మహిళలు మంగళహారతులతో, బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. పరకాలను అమరవీరుల జిల్లా చేసేందుకు పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. పరకాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజి, విద్యాసంస్థలను కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు. పరకాలలో ఒకవేళ చల్లా ధర్మారెడ్డి గెలిస్తే చల్లా చాలన్ వసూలు చేస్తారని హెచ్చరించారు. పరకాలలో వర్తక వ్యాపారులు స్వతంత్రంగా బిజినెస్ చేసుకోవచ్చని, బీజేపీ మీకు అండగా ఉంటుందని అన్నారు. పరకాలలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవకుంటే అగ్రవర్ణాలు బీసీలకు రాజ్యాధికారం ఇస్తే సాధించుకోలేదని అవహేళన చేస్తాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల అందరం బహుజన బిడ్డకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు

### రేగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి



**వరంగల్ వాయిస్, రేగొండ :** సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛ, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ కవాత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రేగొండ ఎస్ఐ ననిగంటి శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారనే ధైర్యాన్ని కల్పించడానికి గోరికొత్తపల్లి మండలంలోని చిన్నకొడేపాక , విజ్జయ్యపల్లీ, రాజక్కపల్లి, గోరికొత్తపల్లి గ్రామాల్లో పోలీస్ స్టేషన్ కు 100సిబ్బందితో బీఎస్ఎఫ్ బలగాలు, మండల పోలీసు సిబ్బందితో పోలీస్ కవాత్ నిర్వహించడం జరిగిందని రేగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. ఈ ఎన్నికలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పోలీస్ కవాత్ అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని తెలిపారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో సాయుధ బలగాలతో కూడిన బీఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పోలీస్ సిబ్బంది లింగమూర్తి, కుమార్, ప్రవీణ్, బీఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ పునర్జన్మ ఇచ్చింది న్యూ శాయంపేట



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కోరారు. శనివారం న్యూ శాయంపేటలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతూ నాకు జన్మించిన గడ్డ వడ్డెపల్లి అయితే రాజకీయ పునర్జన్మ ఇచ్చింది శాయంపేట అని అన్నారు. నాడు మా అన్న ప్రణయ్ భాస్కర్ ను, నేడు నన్ను మీ బిడ్డగా ఆదరించి ఆశీర్వదిస్తున్నారని, శాయంపేట ప్రజలందరికీ పేరుపేరునా శిరస్సు వంచి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఆనారోగ్యంతో బాధపడుతున్న చాలా మందిని పరామర్శించి వారికి మనోధార్యాన్ని కల్పించడమే కాకుండా ఆర్థిక భరోసా కల్పించమన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బీడీ కార్మికుల పెన్షన్ కొరకు కోట్లాడినామని, సమైక్య రాష్ట్రంలో నియోజకవర్గానికి ఐదు కోట్ల నిధులు కూడా తీసుకుని రాలెని నిస్సహాయత స్థితిలో ఉన్న స్వరాష్ట్రంలో కేవలం శాయంపేటలోనే దాదాపు రూ.100కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించి మళ్లీ మీకు సేవా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనార్ధన్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు శివ శంకర్, జోరిక రమేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులకు అండగా ఉంటా

## చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ బంధువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ తెలంగాణ రాకముందు, తెలంగాణ వచ్చిన తర్వాత గౌడల పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసన్నారు. గౌడ కులస్తులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి మద్దతు తెలపడం సంతోషకరంగా ఉందన్నారు. మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతాడని, గౌడ్స్ కు తగిన ప్రాధాన్యత ఇప్పటికే ఇస్తున్నారని, రానున్న కాలంలో కూడా ఇస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను ఆర్థికంగా అభివృద్ధి చేయలేదని, బీసీలను విస్మరించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కల్లు కాంపౌండ్లు, నీరా కేఫ్ లు ఏర్పాటు చేసి వారు ఆర్థికంగా బలపడడానికి కృషి చేస్తుందని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో కూడా గౌడ కులస్తులకు సముచిత స్థానం కల్పిస్తూ, బీసీ బంధు కూడా అందించడం జరుగుతుందని అన్నారు. రానున్న కాలంలో నీరా కేఫ్ లను కూడా పశ్చిమ నియోజకవర్గంలో ప్రారంభించడానికి కృషి చేస్తానని తెలిపారు. మీరు ఓటు వేసి గెలిపిస్తే ఐదేళ్లు మీకు సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపి గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, ఉమ్మడి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గొడిశాల సూరజ్ గౌడ్, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు విద్యాసాగర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు వేణుగోపాల్ గౌడ్, గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్, లీగల్ అడ్వైజర్ ముసి గుంపుల అంజయ్య గౌడ్, గోపా కోశాధికారి చిర్ర ఉపేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కోలవినోద, మహిళా నాయకుడు ఏరుకొండ హైమావతి, జనగాం జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు చిర్రా వెంకటస్వామి గౌడ్, యూత్ అధ్యక్షుడు పల్లె రాజు గౌడ్, శీలం కరుణ గౌడ్, శ్రీపతి ప్రశాంత్ గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా తులసి కళ్యాణం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కార్తీక మాసం స్నానం, దానం, పూజలకు చాలా ప్రీతి పాత్రమైనది. స్కంద పురాణంలో తులసి మాహాత్యం చాలా గొప్పగా వర్ణింపబడినది, తులసి విష్ణు మూర్తికి చాలా ప్రీతిపాత్రమైంది. కార్తీక శుద్ధ ద్వాదశి క్షీరాబ్ది ద్వాదశి ని పురస్కరించుకొని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరీ దేవ్యాలయంలో అశేష భక్తజనుల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో తాటిపాముల నరసింహ మూర్తి, తాటిపాముల దుర్గా ప్రసాద్, మరేపల్లి కౌశిక్ శర్మ మంత్రోచ్ఛారణల నడుమ సామూహిక క్షీరాబ్ధి ద్వాదశి వ్రతాలు, తులసి దామోదర స్వామి కళ్యాణ మహోత్సవం వైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి దేవాలయం సెక్రటరీ ఇమ్మడి రవికుమార్, చౌడవరపు మంజువాణి, చోడవరం సుధీర్ –సుజాత, ఇమ్మడి చంద్రప్రకాష్ జ్యోతి దంపతులు, యాదా సోమయ్య, వేమిశెట్టి సోమయ్య సంధ్య దంపతులు, చౌడవరపు సుభాషిని –కామేశ్వరరావు, మురళి, సాయి, సుమారు 400మంది భక్తులు పాల్గొన్నారు.

## మరోసారి ఆశీర్వదించండి

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ కోరారు. మరిపెడ మండలంలోని తాళ్లపుకళ్లు పాం బండ తండా, వెంకంపాడు, బావజీగూడెం, రాంపురం, చిల్లం చర్ల, నీలుకుర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ శనివారం పర్యటించారు. గ్రామ, గ్రామాన తండాల్లో కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆటపాటలతో కోలాటాల నడుమ పూల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి చేసేది నేనే.. గెలిచేది నేనేనని అన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మరో మారు తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ఎంపీపీ గూగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి చాపల యాదగిరి రెడ్డి, అధ్యక్షుడు రామస హయం సత్యనారాయణ రెడ్డి, మహేందర్ రెడ్డి, సర్పంచులు మల్సూర్, బేబీ రాణి రెడ్డి, శ్రీనివాస్ రావు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని 11వ వార్డుకు చెందిన మహిళలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం పట్టణ కేంద్ లోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో 11 వ వార్డు అధ్యక్షుడు జంజిరాల మనోహర్ అధ్యక్షతన, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో 11వ వార్డు పరిధిలోని మహిళలు బీఆర్ఎస్ పార్టీ నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వార్డు బీఆర్ఎస్ పార్టీ మహిళా మండలి అధ్యక్షురాలు మండల లత, జంజిరాల సరస్వతి, మోతే భాగ్యమ్మ, రెడ్డబోయిన రజిత, సంధ్య, కొండబత్తుల మధురమ్మ, ధనమ్మ, ఝాన్సీ, సరిత, వినీత, సునీత, తాటి శంకరమ్మ, ఆఫ్రోజ్, చిదిరాల సోమక్క, జిల్ల సోమక్క, పున్నం సరిత, వడ్డేపల్లి ఎల్లమ్మ, చింతల లావణ్య, కొండబత్తుల లక్ష్మీ, బుదారపు రాజేశ్వరి, కర్ణ, శంకరబోయిన యాకమ్మ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పైండ్ల వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో మాక్ పోలింగ్



**వరంగల్ వాయిస్, కాటారం :** రానున్న శాసనసభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో కాటారం కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో మాక్ పోలింగ్ కార్యక్రమం ప్రత్యేక అధికారిని చల్లా సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓటింగ్ లో గెలిచిన నాయకుడిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్లా సునీత, సుజాత, రాజమణి, లక్ష్మి, శ్రీలత, సరిత, విజయ, నళిని, దివ్య, శిరీష, కవిత, స్వప్న, నాజియా, మణిమాల, అరుణ, పీఈటీఏంఎన్ఎం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కొండా సుస్మితా పటేల్ ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని కాశిబుగ్గలో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కొండా సుస్మిత పటేల్ వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ గెలుపు కోసం విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పలువురిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, వరంగల్ తూర్పు అభ్యర్థి కొండా సురేఖ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోతిలాల్ నాయక్, సుల్తానా సమ్మక్క, రాజు, రాజేష్, తదితర కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** విద్యాధికులు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు పరిపాలకులను ఎంపిక చేసుకోవడంలో విచక్షణతో అత్యధిక మంది ఓటు హక్కు వినియోగించుకొని సరికొత్త ఒరవడికి నాంది పలకాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టులో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటు హక్కు నమోదు పెంచడంలో భాగంగా చేపట్టిన స్వీప్ కార్యక్రమాన్ని జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంకతో కలిసి ప్రిన్సిపల్ జడ్జి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మాట్లాడుతూ ఓటింగ్ శాతం పెంచేందుకు చేపడుతున్న కార్యక్రమాల పట్ల జిల్లా ఎన్నికల అధికారి కృషిని ప్రశంసించారు. సమభావంతో చేపడుతున్న స్వీ ప్ కార్యక్రమాలు ప్రజలను ఆలోచింపజేస్తున్నాయన్నారు. విద్యావంతులే ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారని, ఇది జగమెరిగిన సత్యమని అన్నారు. కానీ ఇది రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం కాబట్టి, నిర్లక్ష్యం వహిస్తే సమాజం నష్టపోతుందన్నారు. దేశం నాకేమిచ్చిందని ప్రధానం కాదని నేనేమి చేశాను అన్నదే ఆలోచించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యుల కంటే నిరక్షరాసులే ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని ఇది సమాజానికి సిగ్గుచేటుగా భావించాలన్నారు. ఓటు వేయడం అనేది సామాజిక బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలోనే ఓటు వేసేందుకు నిర్లక్ష్యం చూపుతున్నారని అందుకే స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో స్వీప్ ప్రచార స్టిక్కర్లను ఆవిష్కరించారు. తెలంగాణ సాంస్కృతిక సారథులు తమ కళా ప్రదర్శన ద్వారా ఓటు హక్కు నమోదుపై కార్యక్రమంనిర్వహించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, న్యాయవాదులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన ఎంపీటీసీ విజయ రెడ్డి

**వరంగల్ వాయిస్, కాటారం:** మండలంలోని చింతగాని గ్రామ ఎంపీటీసీ ఉడుముల విజయ రెడ్డి బీజేపీ పార్టీకి రాజీనామా చేసి శనివారం ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, చింతకాని సర్పంచి బాబా, మాజీ ఎంపీటీసీ కోసరి భాస్కర్, డీసీసీ ఉపాధ్యక్షులు చీమల వెంకటస్వామి, గద్దే సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, ప్రచార కమిటీ కన్వీనర్ కో కన్వీనర్లు కుంభం రమేష్ రెడ్డి, నాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గండ్ర వెంకటరమణారెడ్డికి బ్రహ్మారథం పడుతున్న జనం

### బిఆర్ ఎస్ తుఫానులో విపక్షాలు గల్లంతు

### గ్రామ గ్రామాన జనం నీరాజనం

### అడుగడుగునా జేజేలు పలుకుతున్న ఓటర్లు



# దూసుకుపోతున్న కారు




**భూపాలపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ గ్రామాన ఆయనకు నీరాజనాలు పలుకుతున్నారు. అన్ని వర్గాల ప్రజల నుంచి బిఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతు లభిస్తోంది. గత ఐదేళ్లుగా ఎమ్మెల్యేగా బ్రహ్మాండమైన అభివృద్ధి చేసి చూపించారని జేజేలు పలుకుతున్నారు. అనునిత్యం భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న ఆయనను ఆదరిస్తున్నారు. అటవీ ప్రాంతంలో అండగా నిలిచిన గండ్రకు ప్రజలు చేతులెత్తి మద్దతు పలుకుతున్నారు. గత పదేళ్లుగా సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమానికి ముక్తకంఠంతో సంఘీభావం తెలుపుతూ రమణారెడ్డిని గెలిపిస్తామంటున్నారు.**

**(వరంగల్ వాయిస్, భూపాలపల్లి)**

భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు దీవెనలు ఇచ్చి గెలిపిస్తే.. ఐదేళ్లు సేవకుడిగా పని చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రకటిస్తున్నారు. వివిధ గ్రామాల్లో ఆయన ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో కానరాని కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నేడు ఎన్నికలు రాగానే వస్తున్నారని, వారి మాయమాటలను నమ్మవద్దన్నారు. గత ఐదేళ్లుగా వారు ఎటెళ్లారో ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. విపక్షాల కల్లబొల్లి మాటలు.. రెచ్చగొట్టే ప్రసంగాలను ప్రజలు సహృదయంతో అర్థం చేసుకోవాలన్నారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న తనను మరోమారు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. వచ్చే ఐదేళ్లలో భూపాలపల్లిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ కు ముచ్చటగా మూడోసారి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ తుఫానులో విపక్షాలు కొట్టుకపోవడం ఖాయమని గండ్ర వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు.

### ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్..

భూపాలపల్లిలో శుక్రవారం సాయంత్రం జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. ఈ సమావేశానికి సుమారు 60వేల మంది హాజరు కావడంతో గండ్ర జ్యోతి, గండ్ర రమణారెడ్డి ఊపిరి పీల్చుకున్నారు. భారీ వర్షం కారణంగా సభకు కొంత అంతరాయం కలిగినా.. సీఎం కేసీఆర్ ప్రసంగం గులాబీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఐటీ టవర్, మైనింగ్ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుతో పాటు భూపాలపల్లి జిల్లాను మరింత అభివృద్ధి చేస్తానని కేసీఆర్ హామీ ఇవ్వడంతో ప్రజలు చప్పట్లు, కేరింతలు కొట్టారు. ఇంత వానలో కూడా జనాలను చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు ఖాయమైందని అర్థమవుతుందని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి రమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కేసీఆర్ కోరారు.

### నా విజయం ఖాయం..

కాంగ్రెస్ వస్తే సంక్షోభాలు తలెత్తుతాయి.. కరువుతో అల్లాడుతాము.. పాలనలో స్థిరత్వం లేక ఆగమయ్యే పరిస్థితులు నెలకొంటాయని గండ్ర వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎన్ని ట్రిక్స్ ప్లే చేసినా భూపాలపల్లిలో నా విజయం ఖాయమని స్పష్టం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మామూలు పల్లెను పట్టణంగా తీర్చిదిద్దానని చెప్పారు. అటవీ ప్రాంతమైన భూపాలపల్లి నియోజకవర్గానికి కావలసిన అన్ని మౌలిక అవసరాలను తీర్చానని వివరించారు. గత పాలనలో గ్రామాలు ఎలా ఉన్నాయి.. నేడు తాను చేసిన అభివృద్ధితో ఎట్లా ఉన్నాయనేది ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో పల్లెల సమగ్ర అభివృద్ధి జరిగిందన్నారు. తాను తలపెట్టిన కొన్ని ముఖ్య కార్యక్రమాలు పూర్తి కావాలన్నా, కొత్త ప్రణాళికలు అమలు చేయాలన్నా మరోసారి తనకు అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజలతో నిత్యం కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు అవిశ్రాంతంగా ప్రచారంలో బిజీ బిజీగా గడుపుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి 'వరంగల్ వాయిస్' ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.











**ప్రశ్న : ప్రచారం ఎలా కొనసాగుతోంది..?**

**జవాబు :** తన ఎన్నికల ప్రచారం జెడ్ స్పీడుతో కొనసాగుతున్నది. అన్ని గ్రామాలు కవరయ్యే విధంగా ప్రచార ప్రణాళికను రూపొందించుకొని ముందుకు వెళుతున్నా. డోర్ టు డోర్, రోడ్ షోలు, ఆత్మీయ సమ్మేళనాలు, పార్టీ సమావేశాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నా.. మూడు నెలల నుంచి ప్రతి గ్రామాన్ని తిరిగాను. ప్రజల్లో బీఆర్ఎస్ పట్ల అనూహ్య స్పందన ఉంది. ప్రతిచోట ప్రజలు చూపుతున్న అభిమానం మరువలేనిది.

**ప్రశ్న : ఈసారి పోటీ ఎలా ఉంటుంది?**

**జవాబు :** ఎప్పటి లాగే ఈసారి కూడా ప్రజల్లోకి వెళ్తున్నాను. గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ పని చేస్తున్న. ప్రజలు తప్ప.. నాకు ఇతర వేరే వ్యాపకాలు లేవు. ఎన్నికలు అనగానే ఎవరెవరో వస్తారు. కల్లబొల్లి మాటలు చెబుతారు. ఆ మాటలు నమ్మకండి. మీ కళ్లముందు జరిగిన అభివృద్ధిని చూడండి. ఆలోచించి ఓట్లు వేయండి. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటా. మరో ఐదేళ్లు సేవకుడిగా పనిచేస్తా.

**ప్రశ్న : మీ మేనిఫెస్టో పై ప్రజల స్పందన ఎలా ఉంది..?**

**జవాబు :** సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మేనిఫెస్టోపై ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. కేసీఆర్ చెప్పింది చేయడమే కాకుండా.. చెప్పనిది కూడా చేస్తారు. ప్రజాభీష్టం మేరకు ప్రజల మదిలో ఉన్నది కనుక్కొని అమలు చేస్తారు. దీనికి గతంలో అనేక ఉదాహరణలు ఉన్నాయి. ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా సౌకర్యం, రైతుబంధు సాయం పెంపు, గృహలక్ష్మి, సౌభాగ్య లక్ష్మి, రూ.400కే గ్యాస్ సిలిండర్, పింఛన్ల పెంపు వంటి పథకాలపై జనం నుంచి మంచి ఆదరణ లభిస్తోంది.

**ప్రశ్న : జీఎంఆర్ ట్రస్ట్ ఉద్దేశ్యం ఏంటీ.?**

**జవాబు :** దివంగత తన తండ్రి గండ్ర మోహన్ రెడ్డి పేరిట జీఎంఆర్ ట్రస్ట్ ను ప్రారంభించి సొంత నిధులతో ప్రజలకు ఉచిత సేవలు అందిస్తున్నాను. ట్రస్ట్ ద్వారా కరోనా టైంలో ఎందరినో కాపాడడం జరిగింది. నిరుద్యోగ యువతను పోటీ పరీక్షలకు సిద్ధం చేశా. వివిధ రంగాల్లో శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడం జరిగింది. డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాం. మహిళలకు కుట్టు మిషన్లు, దివ్యాంగులకు అవయవ పరికరాలను సమకూర్చాను. అన్నదాన కార్యక్రమాలు, ఉచిత సేవలు అందించడం జరుగుతుంది.

**ప్రశ్న : రాజకీయ వలసలను ఎలా నివారిస్తారు..?**


**జవాబు :** ప్రజల్లో బలం ఉన్న నాయకులు ఎవరూ బయటికి వెళ్లలేదు. ఒక్కరిద్దరూ ఇతర పార్టీలోకి వెళ్లినంత మాత్రాన మా పార్టీకి వచ్చిన నష్టం ఏమీ లేదు. కాంగ్రెస్ లో చేరిన వారు బలవంతులేమీ కాదు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి విపక్షాలకు చెందిన చాలామంది మా పార్టీలో చేరుతున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలంగా ఉంది. కార్యకర్తలే మా పార్టీకి బలం. నాయకులంతా ఐక్యంగా ముందుకు వెళ్తున్నారు. మా నాయకుడు కేసీఆర్ మాకు కొండంత అండ, మా బాహుబలి ఆయనే.

**ప్రశ్న : మీ విజయానికి దోహదపడే అంశాలు ఏమిటి?**

**జవాబు :** ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే నా విజయానికి సోపానాలు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నది. గత పదేళ్లలో భూపాలపల్లి శీఘ్ర గతిన అభివృద్ధి చెందింది. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుంది. నా మంచితనం.. కమిట్ మెంట్.. సేవా భావం నా విజయానికి దోహదపడుతుంది.

**ప్రశ్న : నియోజకవర్గ ఓటర్లకు ఏం చెబుతారు?**

**జవాబు :** భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల రుణం జీవితంలో తీర్చుకోలేనిది. గతంలో చీఫ్ విప్ గా పని చేశాను. గత ఐదేళ్లుగా ఎమ్మెల్యేగా సేవలందిస్తున్నాను. ఈ రెండు పదవులు ఇక్కడి ప్రజల ద్వారా నాకు లభించాయి. ప్రజలు రెండుసార్లు ఆశీర్వదించడం వల్లే నేను రాజకీయాల్లో ఎదిగాను. ఇక్కడి ప్రజల రుణం తీర్చుకునేందుకే ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నాను. మరో మారు తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని వేడుకుంటున్నాను. ఎన్నికల కోసం వచ్చే టూరిస్టులు కావాలా? మీ మధ్య ఉండి పని చేసే రమణారెడ్డి కావాలో? ఆలోచించమని ప్రజలను కోరుతున్నాను. కాంగ్రెస్, బీజేపీ కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను చూసి ఓట్లు వేయాలని కోరుతున్నా.



# కోరిన కోర్కెలు తీర్చే.. బుగులోని వెంకన్న

రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రతి ఏటా లక్షలాది మంది భక్తుల హాజరు

ఏర్పాట్లు పూర్తిచేసిన దేవస్థాన కమిటీ



**వరంగల్ వాయిస్, రేగొండ :** రేగొండ మండల కేంద్రానికి సమీపంలోని తిరుమలగిరి శివారులో ఉన్న బుగులోని వెంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు ఈనెల 26 ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. జాతర ప్రాంగణ శివారు మొత్తం ఎత్తైన గుట్టలు, ప్రకృతి రమణీయతకు నిదర్శనంగా పాండవుల గుట్టలు, పర్యదనంతో నిండిన పరిసరాల మధ్యలో ప్రతీ సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ప్రకృతి అందాలకు నిలయంగా ఉన్న ఈ జాతరకు ఏటా ఐదు రోజుల పాటు జరిగే జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే కాకుండా ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లిస్తారు. కోరిన మొక్కులు తీర్చే కొంగు బంగారం బుగులోని వెంకటేశ్వరస్వామిగా ప్రసిద్ధి గాంచారు. వెంకటేశ్వరస్వామి వారు నడయాడిన ప్రాంతంగా రెండో తిరుపతిగా ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర గుట్ట మీద కొండల్లో కొలువుదీరి, అడవిలో అభయానిచ్చే స్వామి వారి జాతరకు అన్ని ఏర్పాట్లను దేవాదాయ శాఖ అధికారులు, పాలకవర్గం సిద్ధం చేస్తున్నారు.

### 26 నుంచి జాతర..

మొదటి రోజు తిరుమలగిరి గ్రామానికి చెందిన వంశీయ అర్చకులు కుర్మాచలం వెంకటేశ్వర్ల ఇంటి నుంచి స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో గుట్టకు చేర్చడంతో జాతర ప్రారంభమవుతుంది. సాయంత్రం 4 గంటలకు స్వామివారి కల్యాణం నిర్వహిస్తారు. అనంతరం గుట్టపై భాగంలోని గండ దీపంలో నూనె పోసి వెలిగిస్తారు. సోమవారం స్వామివారికి అభిషేకం, ఏనుగు, అశ్వ వాహన ఊరేగింపు ఉంటుంది. స్వామివారికి మొక్కులు తీర్చుకుంటారు. మంగళవారం ఉదయం 4 గంటల నుంచి స్వామి వారి నిత్య పూజలు, మొక్కులు చెల్లిస్తారు. యథావిధిగా బుధవారం, గురువారం రోజున నిత్య పూజలు మొక్కుబడులు స్వామివారికి చెల్లిస్తారు. శుక్రవారం స్వామివారిని గుట్టపై నుంచి తిరిగి అర్చకులు వెంకటేశ్వర్లు ఇంటి వద్దకు చేర్చడంతో జాతర ముగుస్తుంది.

### అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం..

**– బిల్లా శ్రీనివాస్, ఈవో**



ఆదివారం నుంచి శుక్రవారం వరకు జరిగే బుగులోని జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తుల సౌకర్యార్థం కొత్త రోడ్డును ఏర్పాటు చేశాం. నీటి వసతి, విద్యుత్ ఏర్పాట్లు, లైటింగ్ డెకరేషన్ చేశాం. ప్రత్యేక దర్శనం టికెట్ కౌంటర్ నుంచి గర్భాలయం వరకు నీడ కోసం ఏర్పాటు చేశాం. ఇప్పటికే దాదాపు అన్ని ఏర్పాట్లు చేశాం. జాతర విజయవంతంలో ప్రతీ ఒక్కరం సమష్టిగా కృషి చేస్తాం.

# వాగ్దేవిలో ముగిసిన

## ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల, సీఎస్ఈ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో తొలిసారిగా వర్చ్యువల్ రియాలిటీ అంశంపై పలు విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్స్ ద్వారా నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం శనివారం ముగిసినట్లు ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ రావు తెలిపారు. బోధన, మూల్యాంకన పద్ధతుల్లో కొత్త భావనలపై అధ్యాపకులకు అవగాహన కల్పించామని పేర్కొన్నారు. జ్ఞానం, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక సమాచారం, పరిశోధనా పద్ధతి సాధనాలను ఉపయోగించి జ్ఞానాన్ని పొందవచ్చని తెలిపారు. ఎఫ్‌డీపీ దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ రావు, సీఎస్ఈ డిపార్ట్ మెంట్ హెడ్ ఆర్.నవీన్ కుమార్, కో–ఆర్డినేటర్ కె.షర్మిల అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు. అదే విధంగా ఎఫ్ డీపీ ప్రోగ్రాంలో వారి అనుభవాలను వాగ్దేవి కాలేజీ స్టాఫ్ తో పంచుకున్నారు.

# హోరెత్తిన బీఆర్ఎస్ ప్రచారం

## నరేందర్ వెంటే స్థానికులు

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ ఎస్ ప్రచారం హోరెత్తుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ 37వ డివిజన్ గిరి ప్రసాద్ నగర్, ఎంఎం నగర్, బుడగ జంగాల కాలనీ, మోహిన్ పురలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, గిరిప్రసాద్ నగర్ అధ్యక్షులు ఉల్ఫత్ స్థానిక నాయకత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేరమ్మలతో, మహిళలు బోనాలతో ఎమ్మెల్యే నరేందర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. గతంలో కాలనీల ప్రజలు రోడ్లు, మోరీలు, కనీస అవసరాలు కావాలని అడిగితే జిద్దుగా మీ అవసరాలు తీర్చా..కరెంట్, ఇంటి నంబర్, పట్టాలు అందించిన చరిత్ర నాది. మిగిలింది మీ బిడ్డలకు ఉపాధి కల్పన చేయడమే తదుపరి అన్నారు. నియోజకవర్గంలో రెండు కంపెనీలు నెలకొల్పి ఉద్యోగ కల్పన దిశగా సాగుతున్నామన్నారు. గిరిప్రసాద్ నగర్ లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేశామన్నారు. పెద్ద రోగం వస్తే ప్రజలు ఇబ్బంది పడొద్దని 24 అంతస్తుల హాస్పిటల్ నిర్మిస్తున్నామన్నారు. అతి త్వరలో అందుబాటులోకి వస్తుందన్నారు. ఎన్నికల అనంతరం నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి, దళిత బంధు, మైనారిటీ బంధు, బీసీ బంధు అందిస్తామన్నారు. కాలనీలకు కావాల్సిన మారెమ్మ గుడి, కమ్యూనిటీ హాల్, గట్ల మైసమ్మ, బొడ్రాయి ఏర్పాటుకు సహకారం అందిస్తానన్నారు. స్థానికుడైన నన్ను ఆదరించండి, గెలిపించండని కోరారు. కారు గుర్తుపై ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, కాలనీ ప్రెసిడెంట్ ఉల్ఫత్, రాజారామ్, భిక్షపతి, ఫిరోజ్, ఏలీయా, సురేష్, సతీష్, హరి, ఠాగూర్, రబ్బానీ, బషీర్, సరంగం, రవి, అరుణ, బాబ్యా, చంద్రయ్య, మల్లికార్జున్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





### నన్నపునేని వాణి ప్రచారం..

వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ సతీమణి వాణి శనివారం నగరంలోని 28వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో డివిజన్ లోని ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి నన్నపునేని నరేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# రూ.కోటి పట్టివేత

## అదుపులోకి తీసుకున్న కారు, ఇద్దరు వ్యక్తులు

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంటాయపాలెం ప్రధాన రహదారిపై పోలీసులు శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఓ ఇన్నోవా వాహనంలో సుమారు రూ.కోటి నగదును తరలిస్తుండగా గుర్తించిన పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా దొరికిన నగదు ఎవరిది అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కారులో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రస్తుతం నగదును ఎన్నికల కమిషన్ కు అప్పగించినట్లు పేర్కొన్నారు. అయితే శుక్రవారం కారు ఇంజన్ లో దాచి తరలిస్తుండగా ప్రమాదవశాత్తు అవి కాలి బూడిదైన సంఘటన మరువక మునుపే కోటి రూపాయల తరలింపు చర్చనీయాంశంగా మారింది.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈనెల 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును తప్పకుండా వేయాలని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. హనుమకొండ అదాలత్ సమీపంలోని జిల్లా కోర్టులో కోర్టు ఉద్యోగులు, బార్ అసోసియేషన్ సభ్యులకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో విలువైందన్నారు. ఎన్నికల్లో కోర్టు ఉద్యోగులు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే సి-విజిల్ యాప్ ద్వారా తెలియజేయవచ్చన్నారు. అదేవిధంగా నూటికి నూరు శాతం ఓటింగ్ ను పెంచేందుకు మిషన్ -29 ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో తప్పకుండా ఓటు వేస్తామని కోర్టు ఉద్యోగులు, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి, హనుమకొండ, వరంగల్ జిల్లాల న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శులు ఉపేందర్, సాయికుమార్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ రెడ్డి, వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనంద్ మోహన్, హనుమకొండ జిల్లా స్వీప్ నోడల్ అధికారి ఎం.హరి ప్రసాద్, వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

# పకడ్బందీగా హోమ్ ఓటింగ్

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికల సంఘం మార్గదర్శనాలు విధిగా పాటిస్తూ హోమ్ ఓటింగ్ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిని కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గం గోపాల్పూర్ లోని సురేంద్రపురి కాలనీలో జరుగుతున్న హోమ్ ఓటింగ్ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 80 సంవత్సరాలు పై బడిన వృద్ధులు, పీడబ్ల్యూడీ ఓటర్లు 12–డి ప్రకారం ఎలక్షన్ కమిషన్ ఇంటి వద్ద నుంచే ఓటు వేసే అవకాశం కల్పించిందన్నారు. ముందస్తుగా దరఖాస్తు చేసుకున్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ నెల 23 వ తేదీ నుంచి హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్నామన్నారు. మూడు నియోజకవర్గాల్లో మొత్తం 667 మందికి పోస్టల్ బ్యాలెట్ మంజూరు చేయగా శుక్రవారం సాయంత్రం వరకు 488 మంది ఓటర్లు ఇంటి నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్, పోలింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్, పోలీస్ కానిస్టేబుల్ సమక్షంలో లైవ్ విజయోగ్రఫీతో జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**వరంగల్ వాయిస్, రంగశాయిపేట :** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట లేనిన్ నగర్ కు చెందిన కత్తి లక్ష్మీనారాయణ, మజ్జిగ తిరుమల్ బీఆర్ఎస్ పార్టీని వీడి కేడల జనార్ధన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం గోపాల నవీన్ రాజ్ వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెడల జనార్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దామర కొండ కరుణాకర్, పాలకుర్తి సుమన్, సహదేవ్, ఇటికల అశోక్, కెడల చంద్ర శేఖర్, సోమ అనిల్, శివ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com